షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152
1 YEAR HAPPY WORK ANNIVERSARY...
సంపుటి : 2 సంచిక : 47 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 17 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు
VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 17 january 2025 PAGES : 8 PRICE : 5/-




చైనాకు చెక్ పెట్టేందుకు

## భారత్ రెడీ

- స్పేస్‌లో అడుగుపెట్టే ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్
- యూఎస్, రష్యా, చైనా దేశాల తర్వాత అంతరిక్షంలో స్పేడెక్స్ డాకింగ్ ప్రయోగం విజయవంతం
- భారత అంతరిక్ష ప్రయోగాలను మరో మలుపు తిప్పగలిగే సంక్లిష్ట ప్రయోగం సక్సెస్ కావడంతో.. అంతటా ప్రశంసలు

# అదే నా గోల్


## నిరంతరం పనిచేస్తా

- పండుగల సంస్కృతిని కాపాడటమే అందరి బాధ్యత
- తెలుగువారు గ్లోబల్‌గా ఎదుగుతున్నారు
- గతంలో సంక్రాంతికి ఇప్పటి సంక్రాంతికి రాష్ట్రంలో రోడ్లలో తేడా స్పష్టంగా కనిపించింది
- అందరినీ ఫ్రీ వదిలివేశాం... వాళ్ళు కూడా ఆనందంగా ఉన్నారు.
- ఏపీకి పోలవరం జీవనాడి.. కానీ వైసీపీ హయాంలో పోలవరాన్ని గోదావరిలో కలిపేశారు
- గత పాలకులు రాష్ట్రంలో ఎవరికీ స్వేచ్ఛ లేకుండా చేశారు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



అమరావతి

పండుగల సంస్కృతిని కాపాడటమే అందరి బాధ్యత అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీ జీఎస్డీపీ ఫస్ట్ అడ్వాన్స్ ఎస్టిమెట్ 2024-25పై సీఎం మీడియాతో మాట్లాడుతూ.. తమిళనాడు సరిహద్దుల్లో ఉండటంతో రాయలసీమలో జల్లికట్టు ఉండేదని.. గ్రామాలకు ఈ సారి 10 లక్షల మంది వచ్చారని తెలిపారు. తమ మూలాలను గుర్తు పెట్టుకోవడం మంచి అలవాటన్నారు. తెలుగువారు గ్లోబల్‌గా ఎదుగుతున్నారన్నారు. గతంలో సంక్రాంతికి ఇప్పటి సంక్రాంతికి రాష్ట్రంలో రోడ్లలో తేడా స్పష్టంగా కనిపించిందన్నారు. అందరినీ ఫ్రీ వదిలివేశాం... వాళ్ళు కూడా ఆనందంగా ఉన్నారని సీఎం అన్నారు. ఏపీకి పోలవరం జీవనాడి అని.. కానీ వైసీపీ హయాంలో పోలవరాన్ని - మిగతా3లో



## ఏపీకి ఆసియాలోనే అతిపెద్ద సౌర ప్రాజెక్టు

- రూ.10 వేల కోట్లతో ప్లాంట్ పెట్టడానికి రిలయన్స్ ఎన్‌యూ సన్‌టెక్ సంసిద్ధత
- కర్నూలు జిల్లాలో భూములను పరిశీలించిన ప్రతినిధులు
- ఈ ప్రాజెక్టు ద్వారా నిర్మాణ దశలో 1,000 మందికి ప్రత్యక్షంగా 5 వేల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది
- 25 ఏళ్ల కాలానికి విద్యుత్తు కొనుగోలు చేసేలా సెకి ఒప్పందం కుదుర్చుకోనుంది

అమరావతి

ఆసియాలోనే అతిపెద్ద సౌర ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు కానుంది. రూ.10 వేల కోట్ల పెట్టుబడితో 930 మెగావాట్ల సౌర విద్యుత్తు ప్లాంట్‌తో పాటు 465 మెగావాట్ల బ్యాటరీ స్టోరేజి ప్రాజెక్టును ఏర్పాటు చేయడానికి రిలయన్స్ ఎన్‌యూ సన్‌టెక్ ఇటీవల కర్నూలు జిల్లాలో రెండు స్థలాలను పరిశీలించింది. త్వరలో నిర్ణయం వెలువడే అవకాశం ఉంది. సౌర విద్యుత్తు ప్లాంట్ : ఈ ప్రాజెక్టు ద్వారా నిర్మాణ దశలో 1,000 మందికి ప్రత్యక్షంగా 5 వేల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. సెకితో కలిసి ఎన్‌యూ సన్‌టెక్ చేపట్టే ఈ ప్రాజెక్టును 24 నెలల్లో ప్రారంభించాల్సి ఉంటుంది. 25 ఏళ్ల కాలానికి విద్యుత్తు - మిగతా3లో



## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

- 17 మంది నక్సల్స్ హతం..!
- నక్సలైట్లకు గట్టి ఎదురుదెబ్బ
- దక్షిణ బస్తర్ ప్రాంతంలో ఎన్‌కౌంటర్
- అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు భారీ స్థాయిలో యాంటీ నక్సల్ ఆపరేషన్

## ఉద్యోగుల కోసం 8వ పే కమిషన్ ఏర్పాటు

- శ్రీహరికోటలో కొత్త లాంచ్ ప్యాడ్ నిర్మాణం
- కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు
- 1947 నుంచి ఇప్పటివరకు 7 వేతన సంఘాలు ఏర్పాటు
- ప్రస్తుతం ఉన్న పే కమిషన్ 2016లో ఏర్పాటు అయింది
- ఆ వేతన సంఘం గడువు 2026లో ముగుస్తుంది





## ఏపీకి కొత్త పరిశ్రమలు

- మంత్రి రాంప్రసాద్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- కూటమి ప్రభుత్వం ఏర్పడిన 8 నెలల్లోనే సంక్షేమం, అభివృద్ధిలో ఏపీ ముందుకు దూసుకెళ్తుంది
- మహిళలకు మూడు సిలిండర్లు, 64 లక్షల మందికి 30వ తేదీన పెన్షన్లు ఇస్తున్నాం
- వెనక్కి వెళ్లిన పరిశ్రమలన్నీ తిరిగి మళ్లీ రాష్ట్రానికి వస్తున్నాయి..
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

# కార్యకర్తే అధినేత

## కోటి దాటిన పసుపు సైన్యం.. కార్యకర్తలకు నారా లోకేశ్ లేఖ

- రాష్ట్ర వ్యాప్తంగా 11 నియోజకవర్గాల్లో పార్టీ సభ్యత్వాల సంఖ్య లక్ష మార్కు దాటింది
- మరో 105 నియోజకవర్గాల్లో పార్టీ సభ్యుల సంఖ్య 50 వేల మార్కు దాటింది.
- సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామగ్రామాన ఒక పండగలా నిర్వహించారు




ఇంటర్నెట్ డెస్క్

తెలుగు దేశం పార్టీ సరికొత్త చరిత్ర సృష్టించింది. 1,00,52,598 సభ్యత్వాలతో మరో అధ్యయనం ప్రారంభించింది. రాష్ట్ర వ్యాప్తంగా 11 నియోజకవర్గాల్లో పార్టీ సభ్యత్వాల సంఖ్య లక్ష మార్కు దాటింది. మరో 105 నియోజకవర్గాల్లో పార్టీ సభ్యుల సంఖ్య 50 వేల మార్కు దాటింది. మరోవైపు, పార్టీని నమ్ముకున్న కార్యకర్తల సంక్షేమం కోసం సంక్షేమ నిధి సారధి నారా లోకేశ్ విప్లవాత్మక అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో కార్యకర్తలకు ప్రమాద బీమాను రూ.5 లక్షలకు పెంచుతూ యూనైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్‌తో పార్టీ ఒప్పందం కుదుర్చుకుంది కోటి సభ్యత్వాల మార్క్ దాటిన సందర్భంగా కార్యకర్తలను - మిగతా3లో



## ప్రపంచంలోనే 3వ అతిపెద్ద స్టార్టప్ ఎకో సిస్టమ్‌గా భారత్

- తొమ్మిదేళ్ల ప్రస్థానంలో కీలక మైలురాయి
- భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న స్టార్టప్ పర్యావరణ వ్యవస్థ
- స్టార్టప్ ఇండియా, రాష్ట్ర-స్థాయి విధానాలు, అలాగే పెరుగుతున్న ప్రతిభ, డిజిటల్ కనెక్టివిటీ వంటి ప్రభుత్వ కార్యక్రమాలతో మౌలిక సదుపాయాల బలమైన మద్దతు
- భారతీయ స్టార్టప్‌లు దేశీయ సవాళ్లను పరిష్కరించడమే కాకుండా ప్రపంచ సమస్యలను పరిష్కరిస్తున్నాయి
- తక్కువ ఖర్చుతోనే మానవ వనరులను పొందగల్గడం భారత్‌లోనే సాధ్యపడుతోంది

# అదే నా గోల్..

-మొదటిపేజీ తరువాయి

గోదావరిలో కలిపేశారని మండిపడ్డారు. గత పాలకులు రాష్ట్రంలో ఎవరికీ స్వేచ్ఛ లేకుండా చేశారన్నారు. రాష్ట్రంలో వైసీపీ హయాంలో వ్యవస్థలను భ్రష్టు పట్టించారని విమర్శించారు. రాష్ట్రానికి రావాలంటే భయపడ్డారన్నారు. పారిశ్రామిక వేత్తలను కూడా భయపెట్టారని తెలిపారు. సంపద సృష్టించి, ఆదాయాన్ని పెంచుతామని.. ఆదాయం పెరిగితే పేదవాళ్ళకు సంక్షేమ పథకాలను అమలు చేసి పెద్దవాళ్ళను పైకి తీసుకురావచ్చని చెప్పుకొచ్చారు. అప్పట్లో ఆర్థిక సంస్కరణలు ఫలితాలను ఇచ్చాయన్నారు. తాను వాటిని మనసా వాచా నమ్మానన్నారు. విద్యుత్ సంస్కరణలు తీసుకువచ్చి వెలుగులు పెంచానని.. కానీ తాను అధికారాన్ని కోల్పోయానని తెలిపారు. ఐటీని తీసుకువచ్చానని... ఈరోజు ఐటీ అనేక కుటుంబాల్లో జీవనోపాధి కలిపించిందన్నారు.

**అప్పుడు ఎగతాళి చేశారు.. కానీ ఇప్పుడు**

హైదరాబాద్.. ఇండియాలో నెంబర్ 1 అయ్యి తెలంగాణకు బ్యాక్ బోన్‌గా మారిందని.. తెలంగాణకు హైదరాబాద్ ద్వారా అత్యధిక తలసరి ఆదాయం వస్తుందన్నారు. ఐటీ తిండి పెడుతుందా అని చాలా మంది ఎగతాళి చేశారని.. ఐటీ ఇప్పుడు ఎక్కడికో తీసుకెళ్తోందన్నారు. సంపద పెంచితే ఆదాయం పెరిగి సంక్షేమ పథకాల అమలుకు అవాకాశం ఉంటుందని.. ఇదే తాను నమ్మిన సిద్ధాంతమన్నారు. ఆర్థిక సంస్కరణలు అప్పట్లో వేరే మార్గం లేకుండా చేశారని.. అయితే రెండో తరం సంస్కరణలను తాను మొదలుపెట్టినట్లు తెలిపారు. పవర్ సెక్టార్ రిఫార్మ్స్, విమానాశ్రయాలకు ఓపెన్ స్టై పాలసీ, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు, రోడ్లకు శ్రీకారం చుట్టామన్నారు. నెల్లూరు నుంచి చెన్నైకి తరువాత గోల్డెన్ క్వార్డలైటర్‌లు వచ్చాయని... సంపద వచ్చింది ఆదాయం పెరిగిందని తెలిపారు.



**జీఎస్‌డీపీ ముఖ్యం..**

"నేను పెన్షన్ పెంచాను.. దీని వలన వారిని చూసేందుకు పిల్లలు ముందుకు వస్తున్నారు. మనుషులను మనుషులుగా ట్రీట్ చేస్తున్నారు. కుటుంబ సభ్యులను అందరినీ కనెక్ట్ చేస్తున్నాను. ఇల్లు అన్నింటికీ జియో ట్యాగింగ్ చేయిస్తున్నాను. ఎందుకంటే ఇవన్నీ కూడా ప్రభుత్వ కార్యక్రమాల అమలు కోసమే. పీ – 4 అనేది ఒక గేమ్ చేంజర్‌గా మారుతుంది. సమాజంలో ఆర్థికంగా స్థిరపడిన వారు అట్టడుగు స్థాయి ఉన్నవారిని పైకి తీసుకురావాల్సి ఉంటుంది. ఇందుకోసం జీఎస్‌డీపీ ముఖ్యం. నేను అనుకున్న లక్ష్యానికి భవిష్యత్తులో రీచ్ అవుతాము. మేము తయారు చేసిన విజన్ డాక్యుమెంట్‌పై 16 లక్షల మంది తమ అభిప్రాయాలను ఇచ్చారు. చివరకు కేంద్రం వికసిత భారత్‌కు కూడా అన్ని అభిప్రాయాలు రాలేదు" అని ముఖ్యమంత్రి అన్నారు.

**మా లక్ష్యమదే...**

ఫ్యామిలీ మెంబర్స్ అందరికి కనెక్ట్ చేసి ఇంటిని జియో ట్యాగింగ్ చేస్తున్నామన్నారు. విపత్తు వస్తే ప్రతి ఇంటికి సాయం అందించగలుగుతామన్నారు. వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఫ్యామిలీ సాధనే లక్ష్యమన్నారు. పీ4 భవిష్యత్తులో ఒక గేమ్ చేంజర్ అవుతుందని.. గతంలో పీ 3 సంపద సృష్టించిందన్నారు. ఇండియా 1 నుంచి 2 శాతం గ్రోత్ చేయడం వల్ల దాన్ని హిందూ గ్రోత్ రేట్ అని ఎగతాళి చేశారన్నారు. ప్రజల్ని భాగస్వాములను చేయాలనేది తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ ఏడు నెలలు ఏం చేశామో దక్షిణాది రాష్ట్రాలతో కంపేర్ చేసి చెపుతామన్నారు.

**గతేడాది కంటే...**

"టీడీపీ పాలనలో 13.5 శాతం గ్రోత్ ఉంది.. ఇకపై ఈ గ్రోత్ రేట్ 15 శాతం పెంచాలని చూస్తున్నాం. 2047 నాటికి ఈ వృద్ధి సాధిస్తే 58 లక్షల14 వేలు 916 కోట్ల తలసరి ఆధాయం సాధిస్తాం. ఏపీ నుంచి అమెరికా వెళ్లిన వారు అక్కడి వారి కన్నా ఎక్కువ సంపాదిస్తున్నారు. ఆ ఎన్విరాన్మెంట్ ఇక్కడ కూడా కల్పిస్తే మన ఆదాయం కూడా భారీగా పెరుగుతుంది. వృద్ధిరేటును డబుల్ చేస్తే నాలుగున్నర రెట్లు ఆదాయం పెరిగిపోతుంది. గత ఏడాది కంటే ఈ ఏడు 4.03 శాతం వృద్ధి రేటు పెరిగింది. 1 శాతం ఆదాయం పెరిగితే ఏటికేడు ఆధాయంలో పెరుగుదల వస్తుంది. ఈ ఏడాది గ్రోత్ రేటు 12. 94శాతం పెరిగింది. రాష్ట్ర సొంత ఆదాయం, అటు ఎఫ్ఆర్‌బీఎం కూడా ఇలా వెళితే భారిగా పెరుగుతుంది. ఈ వృద్ధి రేటు సాధించకపోతే అప్పు చేయాలి అప్పుడు డెట్ ట్రాప్‌లోకి వెళ్లిపోతాం. ఆదాయం పెరిగితేనే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. గత ఏడాది వృద్ధి రేటు 8.20 ఉంటే ఇప్పుడు 12.94 శాతంకు చేరింది. ఆల్ ఇండియా గ్రోత్ కంటే 3.24 శాతం అధనంగా గ్రో అయ్యాయి. 2019–24 కాలంలో పర్ క్యాపిటా ఇన్ కం కూడా పడిపోయింది. టీడీపీ అధికారంలో ఉన్న ప్రతిసారి వ్యవసాయం రైతుకు అండగా ఉన్నాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# కార్యకర్తే అధినేత

-మొదటిపేజీ తరువాయి

ఉద్దేశించి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ లేఖ రాశారు. కార్యకర్తే అధినేత అంటూ ప్రశంసించారు. విశ్వ విఖ్యాత నటులు, స్వర్గీయ నందమూరి తారకరామారావు పార్టీ పెట్టిన ముహూర్త బలం చాలా గట్టిదని పేర్కొన్నారు. నాడు ఒక్కరితో ప్రారంభమైన ప్రయాణం నేడు కోటి మందితో అతి పెద్ద కుటుంబంగా మారిందని వ్యాఖ్యానించారు. సభ్యత్వం తీసుకొని తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులుగా చేరిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామగ్రామాన ఒక పండగలా నిర్వహించారని ప్రశంసించారు. ఊరూవాడా జై టీడీపీ నినాదాలతో హోరెత్తించారని అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అండమాన్‌తో సహా అనేక ప్రాంతాల్లో ఉన్న తెలుగు వారు, వివిధ దేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐలు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వాములు అయ్యారని తెలిపారు. గత రికార్డులు తిరగరాస్తూ కోటి సభ్యత్వాలతో సరికొత్త చరిత్ర సృష్టించామని హర్షం వ్యక్తం చేశారు.

**వైసీపీకి చుక్కెదురు**

సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కార్యకర్తలు, నాయకులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం, బలగం.. పసుపు జెండా అంటే మనకు ఒక ఎమోషన్ అని వ్యాఖ్యానించారు. పీక మీద కత్తి పెట్టి వేరే పార్టీ అధినేతకు జై కొడితే విడిచిపెడతామని చెప్పినా జై చంద్రబాబు (%జఞ్ఝుఅనతీఝుఎబ%), జై టీడీపీ అంటూ ప్రాణత్యాగం చేసిన చంద్రయ్య తనకు ప్రతి క్షణం గుర్తొస్తారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రత్యర్థులు ఉన్మాదుల్లా మీద పడుతుంటే మీసం మెలేసి, తొడకొట్టి జై చంద్రబాబు అన్న అంజిరెడ్డి తాత తెగువ తనకు నిత్యస్ఫూర్తి అని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో బూత్ ఏజెంట్‌గా ఉండటానికి వీలు లేదని ప్రత్యర్థి మూకలు గొడ్డలి వేటు వేసినా రక్తపు





గాయాలతోనే పోలింగ్ బూత్‌లో కూర్చొని రిగ్గింగ్ అడ్డుకున్న ఉక్కు మహిళ మంజుల గారి ధైర్యం గురించి గుర్తుచేసుకున్న ప్రతిసారి తనకు గర్వంగా ఉంటుందని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రాణం ఎక్కువా? పార్టీ ఎక్కువా? అంటే పార్టీనే ఎక్కువ అని జైకొట్టే చేతులు అనేకం ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఏమి ఇచ్చినా, ఎన్ని జన్మలెత్తినా కార్యకర్తల రుణం తీర్చుకోలేనిదని అన్నారు. దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తల బలం టీడీపీకి మాత్రమే సొంతమని అన్నారు. ఏ పార్టీ ఇవ్వని గౌరవం తెలుగుదేశం పార్టీ తమ కార్యకర్తలకు ఇస్తుందని చెప్పారు. టీడీపీ అధినేత చంద్రబాబు పార్టీలో ఏ ముఖ్యమైన నిర్ణయం తీసుకోవాలన్నా కార్యకర్తలతో చర్చించిన తరువాతే ప్రకటిస్తారని గుర్తు చేశారు. కార్యకర్తల మనోభావాలను, అభిప్రాయాలను గౌరవించే ఒకే ఒక్క పార్టీ తెలుగుదేశం మాత్రమే అని అన్నారు.

కార్యకర్తలను ఉద్దేశించి రాసిన లేఖలో పలు ఇతర అంశాలను కూడా ప్రస్తావించారు. " మంచి నిర్ణయం తీసుకుంటే పొగిడేది మీరే, ఏదైనా నిర్ణయం నచ్చకపోతే ప్రశ్నించేది మీరే. అందుకే పార్టీలో ప్రతి కార్యకర్త అధినేతే. కార్యకర్తల సంతోషమే చంద్రబాబు గారికి ఆనందం. ఆయన నాతో మాట్లాడిన ప్రతిసారి కార్యకర్తల చర్చ ఖచ్చితంగా ఉంటుంది. కార్యకర్తలకు ఉపాధి, వైద్యంతో పాటు వారి పిల్లల చదువుకు సాయం చెయ్యాలని చెబుతుంటారు. కార్యకర్తల సంక్షేమ నిధి సమన్వయకర్తగా పవిత్రమైన బాధ్యత నాకు అప్పగించారు. ఇప్పటివరకు 2,500 మందికి పైగా కార్యకర్తల పిల్లల చదువులకు సహాయం అందించాం. వివిధ ప్రమాదాల్లో మరణించిన సుమారు 5,164 మంది కార్యకర్తల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 2 లక్షల రూపాయలు చొప్పున రూ. 103 కోట్ల 28 లక్షల రూపాయలు అందజేసాం. అనారోగ్యంతో బాధపడుతున్న అనేక మంది కార్యకర్తలకు వైద్య సహాయం అందించాం. సుమారు 2000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాం. సుమారు 5,000 మంది కార్యకర్తల కుటుంబాలకు కష్ట కాలంలో అండగా నిలిచి రూ. 19 కోట్లు ఆర్థిక సహాయం చేసాం. సభ్యత్వం తీసుకున్న తెలుగుదేశం కార్యకర్తల సంక్షేమం చూసేందుకు టీడీపీ కార్యకర్తల సంక్షేమ విభాగం అవిశ్రాంతంగా పని చేస్తోంది. ఎన్టీఆర్ మోడల్ స్కూళ్ల ద్వారా ఉచిత విద్య, ఉపకారవేతనాలు, ప్రైవేట్ స్కూళ్లలోనూ ఫీజుల్లో రాయితీలు రూ. 2 కోట్ల 35 లక్షల రూపాయలు చెల్లించాం. చదువు పూర్తయిన వారికి ఉపాధి..ఉద్యోగావకాశాలు సాధించేలా నైపుణ్యశిక్షణ ఇస్తున్నాం. ప్రస్తుతం సభ్యత్వం ద్వారా వచ్చే ప్రమాద బీమా ప్రయోజనాన్ని రూ. 5 లక్షలకు పెంచాం. జెండా మోసే ప్రతి కార్యకర్తకు అండగా నిలవడమే నా ఎజెండా. కొన్ని నియోజకవర్గాల నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని లక్షకు పైగా సభ్యత్వాలు చెయ్యడంతో పాటు లైఫ్ టైమ్ సభ్యత్వాలు కూడా ఎక్కువగా చేశారు, వారికి నా ప్రత్యేక అభినందనలు" అని నారా లోకేశ్ లేఖలో పేర్కొన్నారు. లైఫ్ టైమ్ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యకర్తకు భరోసా ఇచ్చే సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని కోటి సభ్యత్వాలతో రికార్డులు బద్దలు కొట్టడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు చెప్పారు.

# నితీష్ మరెన్నో సెంచరీలు సాధించి విజయాన్ని కొనసాగించాలి

క్రికెటర్ నితీష్ కుమార్ రెడ్డి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఆస్ట్రేలియా టూర్?లో సెంచరీ చేసిన నితీష్ కుమార్ రెడ్డిని సీఎం అభినందించారు. సీఎంను ఆంధ్ర క్రికెట్ అసోసియషన్ అపెక్స్? బాడీతో కలిసి కలిసామని నితీష్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆస్ట్రేలియాలో 100 చేసినా మ్యాచ్ కోల్పోవడం బాధ అనిపించిందని వెల్లడించారు. క్రికెట్ అనేది ఒక టీం గేమ్ అందరూ రాణిస్తేనే విజయం సాధ్యం అవుతుందని స్పష్టం చేశారు. లాస్ట్ రెండు ఇన్నింగ్స్?లో కాస్త తడబడ్డా అంతకు ముందు ఇన్నింగ్స్?లో లైన్ చివరలో వచ్చినా దేశం కోసం రన్స్ సాధించానన్నారు.

నితీష్?కుమార్?ను కలిసిన విషయాన్ని చంద్రబాబు ఎక్స్?లో పోస్ట్? చేశారు. ప్రపంచ వేదికపై భారతదేశానికి గర్వకారణంగా నిలిచిన నితీష్ తెలుగు జాతికి మెరుస్తున్న స్టార్ అని అన్నారు. తన ప్రయాణంలో అతనికి మద్దతు ఇచ్చిన తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. నితీష్ మరెన్నో సెంచరీలు సాధించి రానున్న రోజుల్లో విజయాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ తరఫున సభ్యులు అందరం నితీష్‌తో సీఎంను కలిసామని ఎంపీ చిన్ని వెల్లడించారు. నితీష్ ప్రతిభకు తాము



ప్రకటించిన 25 లక్షల చెక్ సీఎం ద్వారా అందించామన్నారు. ఐపీఎల్?కు రాష్ట్రం నుండి గతేడాది ఐదుగురు ఎంపిక అయ్యారు. వచ్చే ఏడు 15 మంది ఎంపిక అయ్యేలా కృషి చేస్తామన్నారు. రాజకీయాలకు అతీతంగా తామంతా క్రీడలను ప్రోత్సహిస్తున్నామని అపెక్స్ సభ్యులు తెలిపారు. అంతకుముందు నితీష్ కుమార్ రెడ్డి ఆంధ్ర క్రికెట్ అధ్యక్షుడు, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్, ఏసీఏ కార్యదర్శి రాజ్యసభ ఎంపీ, సానా సతీష్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. నితీష్ కుమార్ రెడ్డిని ఎంపీలు ఇద్దరూ శాలువాతో సత్కరించి వెంకటేశ్వర స్వామి ప్రతిమను బహుకరించారు. ఈ సందర్భంగా నితీష్ కుమార్ రెడ్డి ఆస్ట్రేలియాలో జరిగిన బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ విశేషాలను పంచుకున్నారు. నితీష్ కుమార్ రెడ్డి ప్రతిభను చిన్నతనంలోనే గుర్తించి క్రికెట్?లో ప్రోత్సహించినందుకు నితీష్ కుమార్ రెడ్డి తండ్రి కె. ముత్యాల రెడ్డిని ఎంపీలు ప్రశంసించారు. తన తొలి టెస్ట్ మ్యాచ్ లో ఆస్ట్రేలియా గడ్డపై సెంచరీ సాధించి రికార్డ్ క్రియేట్ చేసిన నితీష్ కుమార్ రెడ్డికి ఎంపి కేశినేని శివనాథ్ అభినందనలు తెలిపారు. ఏపీలోనే కాకుండా దేశవ్యాప్తంగా క్రికెట్?లో రాణించాలనుకునే ఎంతో మంది క్రీడాకారులకు నితీష్ కుమార్ రెడ్డి స్ఫూర్తిగా నిలిచాడని కొనియాడారు.

## తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ కీలక సూచన

సంక్రాంతి సందడి ముగిసింది. దీంతో తెలుగు రాష్ట్రాల్లో స్వస్థలాలకు వెళ్లిన వారు.. మళ్లీ తిరుగు ముఖం పట్టారు. అలాంటి వేళ.. తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వాతావరణం ఎలా ఉండనుంది. ప్రయాణాలకు అనుకూలమా? కాదా అంటే.. అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం తొలగిపోయింది. అయితే అల్పపీడన ద్రోణి ప్రభావంతో కూడిన వాతావరణం నెలకొంది. దీని వల్ల తమిళనాడు, పుదుచ్చేరిలో మరికొద్ది రోజుల్లో.. అంటే.. జనవరి 18, 19 తేదీల్లో అక్కడక్కడా.. భారీ వర్షాలు, చాలా ప్రదేశాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని భారత వాతారణ విభాగం గురువారం వెల్లడించింది. అరేబియా సముద్రంలో అల్పపీడనం తొలగిపోయింది. కానీ ద్రోణి తరహా వాతావరణం ఉంది. దాని వల్ల తమిళనాడు, పుదుచ్చేరిలో జనవరి 18, 19 తేదీల్లో అక్కడక్కడా భారీ వర్షాలు, చాలా చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఇక తెలుగు రాష్ట్రాలకు మాత్రం ప్రస్తుతం ఎలాంటి వాతావారణ హెచ్చరికలు జారీ చెయ్యలేదు. ఇక తెలుగు రాష్ట్రాల్లో ఆకాశం మేఘావృతమై ఉంటుంది. అలాగే గాలి కదలిక అధికంగా ఉంటుంది. వర్షాలు మాత్రం ఎక్కడా పడే అవకాశాలు లేవు. కానీ రాత్రి వేళ మాత్రం ఆంధ్రప్రదేశ్‌లో చలి పెరుగుతోందని వివరించింది. అలాగే గాలి వేగం చూస్తే.. బంగాళాఖాతంలో గంటకు 30 కిలోమీటర్లు.. ఏపీలో గంటకు 15 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని పేర్కొంది. అలాగే తెలంగాణలో మాత్రం గంటకు 11 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని వివరించింది. పగటి వేళ ఉష్ణోగ్రతలు.. తెలంగాణలో 27 డిగ్రీల సెల్సియస్ ఉండనుండగా.. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం 29 డిగ్రీల సెల్సియస్‌గా ఉండనుంది. రాత్రి వేళ తెలంగాణలో 18 డిగ్రీలు, ఏపీలో 21 డిగ్రీల సెల్సియస్‌గా ఉంటుందని పేర్కొంది. అదే విధంగా తేమ మాత్రం పగటి వేళ.. తెలంగాణలో 50 శాతం ఉంటే.. ఏపీలో 60 శాతంగా ఉంటుందంది. రాత్రివేళ తెలంగాణలో 94 శాతం ఉంటే.. ఏపీలో 95 శాతం ఉంటుందని వివరించింది. అయితే రెండు రాష్ట్రాల్లో రాత్రి వేళ మంచు ఎక్కువగా కురుస్తుందంది. మొత్తంగా తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం బాగానే ఉంటుంది. పండగ వేళ.. ఊర్లకు వెళ్లి తిరిగి హైదరాబాద్ వచ్చే వారికి ప్రయాణం మాత్రం ఆహ్లాదకరంగా ఉండనుంది.

## ఏపీకి కొత్త పరిశ్రమలు..



ఉమ్మడి నెల్లూరు జిల్లా: కూటమి ప్రభుత్వం ఏర్పడిన 8 నెలల్లోనే సంక్షేమం, అభివృద్ధిలో ఏపీ ముందుకు దూసుకెళ్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. నాయుడుపేటలో ఇవాళ(గురువారం) మంత్రి రాంప్రసాద్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... మరో రెండు నెలల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలవుతుందని చెప్పారు. మహిళలకు మూడు సిలిండర్లు, 64 లక్షల మందికి 30వ తేదీన పెన్షన్లు ఇస్తున్నామని తెలిపారు. వెనక్కి వెళ్లిన పరిశ్రమలన్నీ తిరిగి మళ్లీ రాష్ట్రానికి వస్తున్నాయి.. కొత్త పరిశ్రమలు క్యూ కడుతున్నాయని అన్నారు. శ్రీ సిటీని అభివృద్ధి చేసి ఉద్యోగ అవకాశాలు మెండుగా కల్పిస్తామని హామీ ఇచ్చారు. సూళ్లూరుపేట నియోజకవర్గానికి రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ సంబంధించి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.

**త్వరగా షాదీఖానా నిర్మాణం పూర్తి చేస్తాం: మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**

నంద్యాల : బనగానపల్లెలో షాదీఖానాను పునః నిర్మాణ పనులను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రారంభించారు. ఆనాటి చంద్రబాబు ప్రభుత్వం కోటి రూపాయలు, తాను సొంతంగా రూ.30 లక్షలు నిధులతో షాదీఖానా నిర్మాణానికి శ్రీకారం చుట్టామని అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో కొంతవరకు పనులు జరిగాయని గుర్తుచేశారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం షాదీఖానా నిర్మాణాన్ని గాలికి వదిలేసిందని మండిపడ్డారు. వైసీపీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నిర్లక్ష్యం వల్ల షాదీఖానా పూర్తికాలేదని చెప్పారు. ప్రజాధనం భారీగా వృథా అయ్యిందన్నారు. వీలైనంత త్వరగా షాదీఖానా నిర్మాణం పూర్తి చేసి ముస్లిం మైనార్టీలకు అంకితం చేస్తామని తెలిపారు. ఒక ఎకరా 17 సెంట్ల వక్ఫ్ బోర్డు భూమి అన్యాక్రాంతం అయిందన్నారు. పాత బంగ్లా వద్ద ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగిస్తామని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు.

## ఆ అధికారులపై మంత్రి నాదెండ్ల మనోహర్ ఫైర్..

**ఏలూరు జిల్లా:** ఏలూరు ఆస్పత్రి వైద్య సిబ్బందిపై మంత్రి నాదెండ్ల మనోహర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏలూరు ప్రభుత్వ ఆస్పత్రిని ఇవాళ(గురువారం) మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ఓపీ సేవలు సరిగా అందకపోవడంపై ఆస్పత్రి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నడవలేని స్థితిలో ఉన్న రోగులకు వీల్ చైర్లు ఏర్పాటు చేయకపోవడంపై సిబ్బందిపై మంత్రి మనోహర్ మండిపడ్డారు. వైద్య సేవలు అందుతున్న తీరుపై రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మగవారికి, మహిళలకు విడివిడిగా ఓపీ సేవలు అందేలా చూడాలని సూచించారు. కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. ఆస్పత్రిలో పేదలకు మెరుగైన వసతులు కల్పిస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. వైద్యసేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి మనోహర్ హెచ్చరించారు. ఏలూరు ప్రభుత్వ ఆస్పత్రిలో టాయిలెట్స్, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంపై అధికారులను మంత్రి నిలదీశారు. నెల రోజుల్లో ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆస్పత్రిలో వివిధ విభాగాలను మంత్రి మనోహర్ పరిశీలించారు. పలు సమస్యలను మంత్రి దృష్టికి ఎమ్మెల్యేలు తీసుకెళ్లారు. సిబ్బంది కొరత త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా కూటమి ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

## ఏపీకి ఆసియాలోనే అతిపెద్ద సౌర ప్రాజెక్టు

-మొదటిపేజీ తరువాయి

కొనుగోలు చేసేలా సెకి ఒప్పందం కుదుర్చుకోనుంది. ఇక్కడ ఉత్పత్తి చేసే విద్యుత్తును దేశంలోని వివిధ పంపిణీ సంస్థలకు సరఫరా చేస్తుంది. బిల్డ్–ఓన్–ఆపరేట్ (బీఓటీ) విధానంలో ప్రాజెక్టును ఏర్పాటు చేయనున్నారు.



**సౌరశక్తి ఉత్పత్తి కేంద్రాలుగా**

ఏపీలో ప్రతి ఇల్లు, కార్యాలయం సౌరశక్తి ఉత్పత్తి కేంద్రాలుగా మారాలని సీఎం చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నారు. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో త్వరలో సౌరకాంతులు వెదజల్లనున్నాయి. పీఎం సూర్యఘర్ పథకం ఇక్కడ ప్రత్యేకత సంతరించుకోనుంది. ఇక్కడి గృహవిద్యుత్తు కనెక్షన్లను సౌర వ్యవస్థతో అనుసంధానించడానికి చేపట్టనున్న పైలట్ ప్రాజెక్టు త్వరలో ప్రారంభం కానుంది. నియోజకవర్గం పరిధిలో 50 వేల గృహ కనెక్షన్లకు సౌరవిద్యుత్తు ఏర్పాటు లక్ష్యంగా అధికారులు చర్యలు ప్రారంభించారు. కుప్పం నియోజకవర్గంలో ఎలక్ట్రిక్ కోఆపరేటివ్ సొసైటీ (రెస్కో) కి 1.30 లక్షల విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో గృహవినియోగ కనెక్షన్లు 77 వేలు ఉండగా వాటిలో సరాసరి 50 వేల కనెక్షన్లు సౌర విద్యుత్తు అందించేందుకు ఎస్పీడీసీఎల్, రెస్కో అధికారులు గుర్తించారు.



# కంభం పట్టణాన్ని కమ్మేసిన మంచు

4

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# పాకల బీచ్ వద్ద మెరైన్, పోలీస్ సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలి

సముద్ర స్నానానికి వచ్చి నలుగురు ప్రాణాలు కోల్పోవడం దురదృష్ట కరం

బాధితులకు ప్రభుత్వం ఆసరాగా ఉంటుంది

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జనవరి 16)
పాకల సముద్ర తీరం వద్ద గురువారం జరిగిన దుర్ఘటన సమాచారంతో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, జిల్లా ఎస్పీ దామోదర్‌తో సహా రెవెన్యూ, పోలీస్ అధికారులు హుటాహుటిన సంఘటన ప్రదేశాన్ని పరిశీలించి స్థానికులను, (తరువాయి 4లో...)



# రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 16)
రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవడంతో పాటు జిల్లాలో రహదారుల భద్రతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం ఒంగోలు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అధ్యక్షతన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా లో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రహదారుల భద్రతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉన్న జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులలో సంయుక్త తనిఖీలు నిర్వహించి తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి తీసుకోవాల్సిన చర్యలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ఆ మేరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అమలు చేయాలన్నారు. వాహనాల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో బారికేడ్స్, స్టాపర్స్, ప్రమాద సంకేత సూచికలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణ పై నేషనల్ హైవే, ఆర్ అండ్ బి శాఖలు చేపట్టవలసిన చర్యలపై ఇదివరకే తగు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, అందుకు సంబంధించిన పనుల పురోగతిని సమీక్షించారు. జిల్లాలో 2024 సంవత్సరంలో జరిగిన రోడ్డు ప్రమాదాలకు సంబంధించి 872 కేసులు నమోదు కాగా అందులో 389 మంది మరణించడం జరిగిందని తెలిపారు. రోడ్డు భద్రతపై ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్య కూడలి రద్దీ ప్రదేశాల్లో రహదారుల ఆక్రమణలపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని మున్సిపల్, ట్రాఫిక్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా గత అక్టోబర్ మాసంలో జరిగిన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలపై సమావేశంలో అంశాల వారిగా చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో డి.టి.సి. ఆర్.సుశీల, డిఎస్పి సురేష్ బాబు, ఆర్. అండ్ బి. ఎస్.ఈ. దేవానందం, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ జమున, డిఎం హెచ్ఓ డాక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా పశుసంవర్ధక అధికారి బేబీరాణి, ఏపిఎస్ఆర్‌టిసి ఆర్ఎం శ్రీ సుధాకర్, జిల్లా విద్యా శాఖాధికారి కిరణ్ కుమార్, ఎన్హెచ్ఎఐ పీడి విద్యాసాగర్, జిల్లాలోని మున్సిపల్ కమీషనర్లు, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# పాకల తీరంలో విషాదం

ముగ్గురు మృతి, ఒకరు గల్లంతు

ఒకరిని కాపాడిన మత్స్యకారులు

గల్లంతయిన వారి కోసం గాలింపు చర్యలు

చేపట్టిన పోలీస్ యంత్రాంగం

సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్







(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జనవరి 16)
సంక్రాంతి పండుగ సందర్భంగా ముక్కనుమ రోజు ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం పాకల సముద్ర తీరంలో పుణ్య స్నానానికి వచ్చిన వారిలో ముగ్గురు మృతి చెందగా, ఒకరిని స్థానిక మత్స్యకారులు కాపాడి ఒడ్డుకు చేర్చారు. ఒకరు సముద్రంలో గల్లంతు అవడంతో సింగరాయకొండ పోలీస్‌లు సిఐ చావా హాజరత్తయ్య పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది స్థానిక మత్స్యకారుల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. పాకల తీర ప్రాంతంలో తరచూ ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటుండంతో పోలీస్‌లు, అధికార యంత్రాంగం, మెరైన్ పోలీసు పటిష్ఠమైన ముందు జాగ్రత్త చర్యలు చేపడుతున్నా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. పండుగ సందర్భంగా ముక్కనుమ రోజు కొండపి నియోజకవర్గం పొన్నలూరు మండలం, ఇతర ప్రాంతాలకు చెందిన వారు సముద్ర స్నానానికి పాకల తీరానికి (తరువాయి 4లో...)



# పాకల బీచ్ వద్ద మెరైన్, పోలీస్ సమన్వయంతో పటిష్ఠ చర్యలు చేపట్టాలి







బాధితులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పండుగ, పరవడి రోజులలో సముద్ర స్నానానికి వచ్చే యాత్రికులు, భక్తులకు ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పోలీస్, రెవెన్యూ, పంచాయితీ, మెరైన్ పోలీసు లు సమన్వయంతో చర్యలు చేపట్టాలని మంత్రి స్వామి అధికారులను ఆదేశించారు. సముద్ర తీరం వద్ద ప్రమాద సంకేతాలు తెలిసే విధంగా శాశ్వత ఏర్పాట్లు చెయ్యాలని అవసరమైన జండాలు పెట్టాలని ఆయన అధికారులకు సూచించారు. గురువారం జరిగిన దుర్ఘటన లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా పరామర్శించి ధైర్యం చెప్పారు. పాకల తీరప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృత దేహాలను సందర్శించి ప్రభుత్వం నుంచి భరోసా ఉంటుందని బాధిత కుటుంబాలను ఓదార్చారు. మంత్రి వెంట జిల్లా ఎస్పీ దామోదర్‌తో పాటు రెవెన్యూ, పోలీస్ అధికారులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# పాకల తీరంలో విషాదం

వచ్చి సముద్ర స్నానం చేస్తుండగా ప్రమాద వశాత్తూ విషాద సంఘటన చోటు చేసుకుంది. సముద్ర స్నానానికి వచ్చి మృతి చెందిన వారిలో ఇద్దరు పొన్నలూరు మండలం తిమ్మపాలెం గ్రామ పంచాయితీ శివన్న పాలేనికి చెందిన నోసి జస్సిక (15), నోసిన మాధవ (25), కందుకూరు మండలం అనంత సాగరం(కొల్ల గుంట)కి చెందిన కొండాబత్తిన యామిని (16) గా గుర్తించారు. సముద్ర స్నానానికి వెళ్లి నీటిలో మునిగి పోతున్న ఒక వ్యక్తిని స్థానిక మత్స్యకారులు కాపాడి ఒడ్డుకు చేర్చారు. ఒకరు సముద్రంలో గల్లంతు కావడం తో పోలీస్‌లు అధికారుల పర్యవేక్షణ లో మత్స్యకారుల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. మృతి చెందిన వారిని శవ పంచాయితీ నిర్వహించ పోలీస్ లు శవ పరీక్ష కి ఆసుపత్రికి తరలించారు. త్రుటిలో ప్రాణాలతో బయట పడ్డ వ్యక్తికి ప్రాథమిక వైద్యం అందించి ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనతో పాకల సముద్ర తీరం విషాదంలో మునిగిపోగా పర్యాటకులు ఆందోళనకి గురయ్యారు. సంఘటన సమాచారం అందుకున్న సింగరాయకొండ సిఐ చావా హాజరత్తయ్య, సింగరాయకొండ పోలీస్ స్టేషన్ సిబ్బందితో అవసరమైన చర్యలు చేపట్టారు.



# కంభం పట్టణాన్ని కమ్మేసిన మంచు





**(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 16)**

కంభం పట్టణంలో గురువారం ఉదయం మంచు కమ్మేసింది. మంచు విపరీతంగా కురుస్తున్నందున రోడ్డు మార్గం కనిపించక వాహనదారులు కొంత ఇబ్బందులకు గురయ్యారు. మంచు, చలి తీవ్రత వలన పిల్లలు వృద్ధులు ఇంటి నుండి బయటకు రాలేక ఇండ్లలోనే ఉండిపోయారు. యువత మంచు వాతావరణాన్ని ఉల్లాసంగా ఆస్వాదించారు. ఈ మధ్య కాలంలో ఇంత మంచు కురవడం ఇదే మొదటిసారి పూర్తిగా తెల్లవారినా కూడా లైట్లు వేసుకొని వాహనాలు నడిపే పరిస్థితి నెలకొంది. కంభం రైల్వే స్టేషన్ పూర్తిగా మంచుతో కనబడకుండా పోయింది.

# మూడో రాకెట్ ప్రయోగ కేంద్రం ఏర్పాటుకు రూ.3,984.86 కోట్లు

## 2035 నాటికి భారతీయ అంతరిక్ష కేంద్రం

## 2040 నాటికి చంద్రుడిపై భారత వ్యోమగాములు

## బిజెపి నేతలు

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 16)**

శ్రీహరికోటలో మూడో రాకెట్ ప్రయోగ కేంద్రం ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలపడం పట్ల భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. గురువారం పత్రిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత అంతరిక్ష రంగం అత్యున్నత స్థాయికి చేరుకుందనీ. మూడో రాకెట్ ప్రయోగ కేంద్రం ఏర్పాటుతో, భారత్ అంతరిక్ష రంగంలో మరింత శక్తిని పొందనుంది. ఇది దేశం కోసం గర్వకారణం," అన్నారు. మానవ సహిత అంతరిక్ష మిషన్ల సామర్థ్యాన్ని పెంచడంలో ఈ కేంద్రం కీలకంగా మారనుందని చిలకా ప్రవీణ్ కుమార్ అభిప్రాయపడ్డారు.మూడో రాకెట్ ప్రయోగ కేంద్రం ఏర్పాటుకు రూ.3984.86 కోట్ల వ్యయంతో మౌలిక సదుపాయాల అభివృద్ధి చేపట్టడంపై కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా భారత్ అంతరిక్ష రంగంలో మరిన్ని విజయాలు సాధించి, ప్రపంచస్థాయి శక్తిగా ఎదగనుంది అని అన్నారు. 2035 నాటికి భారతీయ అంతరిక్ష కేంద్రం స్థాపన, 2040 నాటికి చంద్రుడిపై భారత వ్యోమగాముల బృందం దిగిపడే లక్ష్యాలను సాధించేందుకు ఈ నిర్ణయం కీలకంగా మారుతుందని చిలకా ప్రవీణ్ కుమార్ విశ్వాసం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో భారత అంతరిక్ష రంగం మరిన్ని విజయాలను సాధించి, ప్రపంచంలోని అగ్రగామిగా నిలుస్తుంది అని తెలిపారు.

# తెలుగు నాడు డైరీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 16)**

మండలంలోని తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘం నాయకులు గురువారం కందుకూరు ఎమ్మెల్యే చేతుల మీదుగా తెలుగు నాడు క్యాలెండర్ , డైరీను ఆవిష్కరించారు. విద్యుత్ కార్మిక సంఘం నాయకులందరూ కలిసి విద్యుత్ సమస్యలపై నాగేశ్వరరావుకు మెమోరండం అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు నాడు కార్మికులు పాల్గొన్నారు.



# కుటుంబ బంధాలు బలపడేందుకే ఏటి పండుగ

## రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 16)**
కుటుంబాలు బలపడే అందుకే ఏటి పండుగ అని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ గురువారం అన్నారు. ఆయన నగరంలోని ఏర్పాట్లు పరిశీలించారు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ. ఏర్పాట్లపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. అన్నదమ్ములు, కుటుంబ సభ్యు మధ్య బంధాలు బలపడేందుకు ఏటి పండుగ వంటి కార్యక్రమాలు దోహదపడతాయని రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. గురువారం ఉదయం పెన్నా నది ఒడ్డున జరిగే గొబ్బెమ్మల నిమజ్జనోత్సవం ఏటి పండుగకుసంబంధించిన ఏర్పాట్లు ఆయన దగ్గరుండి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఏటి పండుగ ను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని తెలిపారు. గురువారం సాయంత్రం జరిగే గొబ్బెమ్మ నిమజ్జోత్సవం పండుగలో నెల్లూరు నుండే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి లక్షలాదిగా భక్తులు పాల్గొనే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగిందన్నారు. ముఖ్యంగా పెన్నా నదిలో అవసరాన్ని బట్టి నీటిని విడుదల చేయాలని ఆదేశించామన్నారు. నీటిలో చెత్తాచెదారాలు తొలగించి శుభ్రపరచాలని, గజ ఈతగాళ్లను సిద్ధం చేయాలని, ఇక్కడ భక్తులు కూర్చుని తినుబండారాలు, భోజనాలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించామన్నారు. ఈ ప్రాంతంలోనే జిల్లాలోని తొమ్మిది దేవాలయాల దేవత మూర్తులను ఏర్పాటు చేస్తారని, ఏటి పండుగకు వచ్చే భక్తులు ఆయా దేవతమూర్తులను దర్శించుకునేందుకు తగిన విధంగా బారికేడ్లను నిర్మించాలని సూచించారు. అలాగే పెన్నా బ్యారేజ్ పక్కన వాహనాల పార్కింగ్ కి అవసరమైన స్థలాన్ని కేటాయించాలని పోలీస్ శాఖ అధికారులకు సూచించామన్నారు.సాంస్కృతిక కార్యక్రమాల వేదికను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇరిగేషన్ మున్సిపల్ పోలీస్ తదితర శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చక్కగా చేశారని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. దారిసి త 5 ట నిన్న నవాబుపేటలో కనుమ పండుగ సందర్భంగా జరిగిన పాట్వేటర్వేట తెప్పోత్సవానికి లక్షలాదిమంది భక్తులు విచ్చేసారని, గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో బురద మయంగా ఉన్న కాలువకు అప్పటి మేయర్ అబ్దుల్ అజీజ్ సహకారంతో ఘాట్లను నిర్మించి సుందరంగా తీర్చిదిద్దామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు నాయకులు వివిధ శాఖల అధికారులు ఉన్నారు.



## జువ్వలేరు, బుచ్చెనపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 16)**
పొలం పిలుస్తోంది కార్యక్రమం మండలంలో జువ్వలేరు, బుచ్చనపాలెం గ్రామాల్లో గురువారం జరిగింది. గ్రామాలలో మిరప తోటలను ఉద్యాన శాఖ అధికారి డి సంధ్య పరిశీలించారు. తోటలలో కొమ్మ ఎండు తెగులు, కాయ కుళ్ళు, కుచ్చు తెగులు , పూతరాలడం గమనించారు. కొమ్మ ఎండు ,కాయ కుళ్ళు తెగులు ఉధృతి ఎక్కువగా ఉన్న తోటలు మొదట తెగులు వచ్చిన కొమ్మలన్నిటిని పూర్తిగా తీసేయాలి.అనంతరం నేటివో గాని ఆమిస్టర్ గాని లేదా క్యాబ్రియో టాప్ 2 -3 గ్రామ్స్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. లేకపోతే మొక్కలు తట్టుకోలేక తెగుళ్లు ఎక్కువై చనిపోతున్నాయి. అలాగే పూత రాలేదని నివారించడానికి ప్లాన్ అఫ్ ఫిక్స్ వన్ ఎంఎల్ నా 4.5 లీటర్ నేటి కలుపుకొని పిచికారి చేసుకోవాలి అలాగే బోరాన్ రెండు గ్రాములు , 13 :0 :45 10 గ్రాములు లీటర్ నీటి కలిపి వారం వ్యవధిలో రెండు ముంచి మూడుసార్లు పిచికారి చేసుకోవాలి. కుచ్చు తెగులు నివారణకు డైఫ్ పెంతు రియాన్ ఉండే మందులను వాడుకోవాలి అలాగే కాల్షియం నైట్రేట్ 1కేజీ, మెగ్నీషియం సల్ఫేట్ 1ఎంఎల్, బోరాన్ 0.5కేజీ ఒక ఎకరాకి వేసుకోవాలి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి జలాలుద్దీన్ గ్రామ వ్యవసాయ విస్తరణ సహాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్యారమ్ బోర్డు టోర్నమెంట్‌ను ప్రారంభించిన గునుపూడి భాస్కర్, మీగడ ఓబులరెడ్డి





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 16)**
పొదిలి పట్టణంలోని మిస్టర్ టీ షాప్ నందు యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్యారమ్ బోర్డు టోర్నమెంట్ ను గురువారం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, పొదిలి మండలం టీడీపీ అధ్యక్షులు మీగడ ఓబులరెడ్డిలు కలిసి రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గునుపూడి భాస్కర్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో పిల్లలు, పెద్దలు కేవలం సెల్ ఫోన్లకు పరిమితమై, శారీరక శ్రమ అనేది లేకుండా ఆటలు ఆడుతున్నారని, పండుగల సందర్భంగా అయినా మానసికోల్లాసం కొరకు, శారీరక శ్రమ కొరకు ఆటలు పోటీలు పెట్టిన యువతను ప్రోత్సహించాలని తాము సహకారం అందిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా గునుపూడి భాస్కర్, మీగడ ఓబులరెడ్డి కలసి కొద్దిసేపు క్యారమ్ బోర్డు ఆడి యువకులను ఉత్తేజపరిచారు. క్యారమ్ బోర్డు టోర్నమెంట్‌లో గెలుపొందిన వారికి మాగులూరి శివ ప్రణీత్ షీల్డ్ బహుకరిస్తారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి వెంకట సుబ్బారావు, డేవిడ్ భూషణం, మిస్టర్ టీ షాప్ యాజమాన్యం, యువకులు అనేక మంది పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమంలో టిడిపి నేతలు




**(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 16)**
పామూరు మండలం ఇన్నిమెర్ల గ్రామాలలో జరిగింది. గ్రామాలలో మిరప తోటలను ఉద్యాన శాఖ అధికారి పరిశీలించారు. తోటలలో కొమ్మ ఎండు తెగులు, కాయ కుళ్ళు , కుచ్చు తెగులు , పూతరాలడం గమనించారు. కొమ్మ ఎండు మరియు కాయ కుళ్ళు తెగులు ఉధృతి ఎక్కువగా ఉన్న తోటలు మొదట తెగులు వచ్చిన కొమ్మలన్నిటిని పూర్తిగా తీసేయాలి. ఆ తర్వాత నేటివో గాని ఆమిస్టర్ గాని లేదా క్యాబ్రియో టాప్ 2 -3 గ్రామ్స్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. లేకపోతే మొక్కలు తట్టుకోలేక తెగుళ్ల ఎక్కువై చనిపోతున్నాయి. అలాగే పూత రాలేదని నివారించడానికి ప్లాన్ అఫ్ ఫిక్స్ వన్ ఎంఎల్ 4.5 లీటర్ నేటి కలుపుకొని పిచికారి చేసుకోవాలి అలాగే బోరాన్ రెండు గ్రాములు మరియు 13 :0 :45 10 గ్రాములు లీటర్ నీటి కలిపి వారం వ్యవధిలో రెండు ముంచి మూడుసార్లు పిచికారి చేసుకోవాలి. కుచ్చు తెగులు నివారణకు డైఫ్ పెంతు రియాన్ ఉండే మందులను వాడుకోవాలి అలాగే కాల్షియం నైట్రేట్ 1కేజీ ,మెగ్నీషియం సల్ఫేట్ 1కేజీ, బోరాన్ 0.5కేజీ ఒక ఎకరాకి వేసుకోవాలి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఏ రాధ, గ్రామ వ్యవసాయ విస్తరణ సహాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నూతన సిఐను కలిసిన మణికేశ్వరం టీడీపీ నేతలు



**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జనవరి 16)**
అద్దంకి సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఏ సుబ్బరాజును అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామ టీడీపీ నేతలు గురువారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, మాజీ కో ఆప్షన్ బడావలి, మోషే, మౌలాలి, మాథ్యూస్, బుల్లయ్య, యేసురత్నం, పాంటింగ్, సుధాకర్‌రెడ్డి, హుస్సేన్, తదితరులు ఉన్నారు.

# శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప భక్తుల బృందం

## ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం


(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 16)
సిఎస్‌పురం మండలం శీలంవారిపల్లి గ్రామ వాస్తవ్యులు హైదరాబాదులో వ్యాపార నిమిత్తం ఉప్పుగూడలో నివాసం ఉంటున్న అయ్యప్ప స్వామి మాలధారులు పిడుగు సత్యనారాయణ స్వామి, రావూరి రమణయ్య స్వామి, లింగము మురళి స్వామి, పిడుగు నరసయ్య స్వాముల ఇరుముడి కార్యక్రమం ఘనముగా నిర్వహించారు అయ్యప్ప మాలదారణ స్వాములు అయ్యప్ప స్వామి దేవస్థానంలోని మండలములో గల అయ్యప్ప స్వామి దేవస్థానం నియమ నిబంధనలతో పూజా కార్యక్రమంలు నిర్వహించిన స్వాములు స్థానిక దేవస్థానమునకు చేరుకొని గురు స్వామి ద్వారా ఇరుముడులు కట్టించుకొని ప్రత్యేక హెూమం పూజలు చేసి అయ్యప్ప స్వాములకు మంత్రోచ్ఛారణ చేసి ఇరుముడులు కట్టి ఆశీర్వదించారు అయ్యప్ప స్వాములు ఇరుముడి కార్యక్రమాన్ని వైభవంగా గురు స్వాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భముగా స్వామియే శరణమయ్యప్ప అంటూ శరణు కోరుతూ భక్తి పరవశం నడుమ ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇరుముడి కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన బంధువులు మిత్రులు ఆలయ ప్రాంగణం కోలాహాలముగా మారింది ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అయ్యప్ప స్వాముల ఆశీర్వాదం తీసుకున్నారు తదుపరి భక్తుల కోసం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక దేవాలయం వద్ద నుండి బయలుదేరిన అయ్యప్ప స్వాములు భక్తులు బంధువులతో కలిసి డప్పు వాయిద్యాలతో భజనలతో మేళ తాళాలతో భారీ ఎత్తున ఊరోగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం అయ్యప్ప మాలాదారణ స్వాములు వాహనాలలో హరిహరపుత్ర అయ్యప్ప స్వామి సన్నిధి శబరిమలకు మొక్కులు తీర్చుకొని దీక్షను విరమించుటకు బయలుదేరి వెళ్లారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి మాలధారణ స్వాములు, పిడుగు హరి నారాయణ, పిడుగు ఆదినారాయణ, పిడుగు నారాయణ, పిడుగు కృష్ణ, కొట్టే ఫణీంద్ర, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.






# అంగరంగ వైభవంగా శ్రీ భ్రమరాంబికా సమేత మల్లేశ్వర స్వామి వారి తెప్పోత్సవం

## ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి పి నారాయణ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 16)

నెల్లూరులో పురాతన ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో కలిసి అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. నగరంలోని మైపాడు గేట్, నవాబుపేట వెలసియున్న శ్రీ భ్రమరాంబిక సమేత శ్రీ మల్లేశ్వర స్వామి పార్వేట తెపోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. బాణసంచా కాంతులలో, విద్యుత్ దీపాలంకరణతో ఆ ప్రాంతమంతా దగద్ధాయమానంగా వెలిగిపోయింది. ఈ తెప్పోత్సవాన్ని చూసేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. భ్రమరాంబిక సమేత శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయం ఉత్సవమూర్తులను తెప్పోత్సవ ప్రాంతంలో కొలువు తీర్చి పూజలు నిర్వహించారు. కొలువుదీరిన స్వామివారి ఉత్సవమూర్తులను మంత్రి నారాయణ దర్శించుకున్న అనంతరం ఊరేగింపుగా తీసుకొచ్చి తెప్పలో కొలువు తీర్చారు. ఈ సందర్భంగా నారాయణకు దేవస్థానం అర్చకులు వేదపండితులు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ జనార్దన్‌రెడ్డి తదితరులు ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభ స్వాగతం పలికి ఆశీర్వచనాలు చేశారు. అనంతరం మంత్రి నారాయణ తెప్పలో కొలువుదీరిన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదించారు. ముందుగా మంత్రి నారాయణ పత్తి వారి సత్రం లో కొలువుదీరిన శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారు, శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి ఉత్సవముర్తులను, భవానీ నగర్‌లో వెలసీయున్న శ్రీశ్రీశ్రీ భవాని అమ్మవారిని, శ్రీ దుర్గమ్మ ను, శ్రీ శిరిడి సాయిబాబా ఆలయాన్ని,ఆంజనేయ స్వామి వారిని, దర్శించుకుని ప్రత్యేక ఎ ్ ా జ ల ు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఆనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా పెద్ద సంఖ్యలో విచ్చేసినభక్తుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశామన్నారు. గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో బురదమయంగా ఉన్న కాలును శుభ్రపరిచి ఘాట్లను నిర్మించడం జరిగిందన్నారు. అనంతరం ప్రభుత్వం మారడంతో ఇక్కడ ఐదేళ్లుగా ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. మున్సిపల్ శాఖ, దేవాదాయ శాఖ పోలీస్ శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు చర్చించి తెప్పోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించడం జరిగిందన్నారు. స్వామి వారి తెప్పోత్సవాల్లో ప్రతి ఒక్కళ్ళు పాల్గొనేందుకు అవసరమైన ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. అధికారుల సమన్వయంతో తెప్పోత్సవాన్ని విజయవంతం చేశారని అభినందించారు. మున్సిపల్ శాఖ దేవాదాయ శాఖ పోలీస్ శాఖ వివిధ శాఖల సమన్వయంతో తెప్పోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టామన్నారు.

టిడిపి జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ గతంలో నారాయణ సహకారంతో ఎంతో అభివృద్ధి చేశామన్నారు. ఆయన చొరవతోనే గాట్లను నిర్మించి బురదతో కూరుకుపోయిన కాలువను సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ నారాయణ నాయకత్వంలో మరింత అభివృద్ధి తో ముందుకు సాగుతామని తెలిపారు. ముందుగా మాజీ కార్పొరేటర్ కొత్తూరు శైలజ నివాసంలో తేనెటి విందులో మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్ నూడ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరా శాఖ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ జడ్పిటిసి విజేతారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ జనార్దన్‌రెడ్డి, ఆలయ ఈవో కవిత, పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు, స్థానిక టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆటలతో ఆరోగ్యం.. పోటీలతో నైపుణ్యం

## - డిఆర్‌డిఏ, మెప్మా పీడీ తేళ్ల రవికుమార్ - విజేతలకు మెమోంటోలు బహుకరణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 16)

సంక్రాంతి పండుగ సందర్భంగా భాగ్యనగర్ పార్క్ లో ప్రతి రోజు షటిల్ బాడ్మింటన్ ఆడుకొనే క్రీడాకారుల కోసా స్నేహపూర్వక భాగ్యనగర్ ప్రేమియర్ లీగ్ బీపీఎల్ -2025 షటిల్ బాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించారు. అందులో పాల్గొని గెలుపొందిన విజేతలకు మెమోంటోలు బహుకరణ కార్యక్రమం భాగ్యనగర్ లయన్స్ చిల్డ్రన్ పార్క్, ఒంగోలు నందు జరిగింది. విన్నర్స్ టీమ్‌గా రోహిత్, ప్రతాప్, రన్నర్స్ టీమ్‌గా కృష్ణారెడ్డి, శ్రీను (సాఫ్ట్వేర్), 19 టీంలు పాల్గొన్న ఈ పోటీలలో ఫైనల్స్‌కి చేరి విజేతలైన రోహిత్, ప్రతాప్ పరాజతులై రెండో స్థానం దక్కించుకున్న కృష్ణారెడ్డి, శ్రీనివాసులను మెమోంటో, దుశ్శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమం లో తేళ్ల. రవికుమార్ ప్రాజెక్ట్ డైరెక్టర్, డిఆర్డిఏ-మెప్మా మాట్లాడుతూ ఆటలు ఆరోగ్యాన్ని పోటీలు నైపుణ్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. తెలుగువారి ఆచార, సంప్రదాయం, సంస్కృతి విశిష్టతలను చాటే సంక్రాంతి మహాపర్వదినం సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహించుకోవడం ఎంతో ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో రాచగొర్ల వెంకటరావు, టీడీపీ నాయకులు మల్లవరం గ్రామ సర్పంచ్, గుడిపాటి పెద్దబ్బాయి రిటైర్డ్ ఎలక్ట్రికల్ ఏఈ కృష్ణారెడ్డి, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్, శంకర్ బాబ్జి రిటైర్డ్ హెల్త్ సూపరింటెండెంట్, షేక్ ఖాసీం, కొమ్ము రవివర్మ, కత్తి కళ్యాణ్, కామేశ్వరరావు, మేకల అంజిరెడ్డి, అడ్వొకేట్ నాయుడు, సినీ కొరియోగ్రాఫర్ మద్దెల శ్రీను, బండారు మహేష్, కరాటే రవి, తన్నీరు గిరిధర్, శ్రీనివాస్, సాయి, భార్గవ్, ఆదిత్య, సునీల్ చౌదరి, నాని, అభి, పవన్, పలువురు భాగ్యనగర్ లయన్స్ చిల్డ్రన్ పార్క్ వాకర్స్, ప్లేయర్స్ పాల్గొన్నారు.





# ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

## కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 16)

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులల్లో మౌలిక వసతులు కల్పనలో ఎక్కడ రాజీలేకుండా ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణ వార్డు ప్రజలు ఫిర్యాదులు మేరకు గురువారం కనిగిరి పట్టణంలోని 11వ వార్డులోని డ్రైవర్స్ కాలనీలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మున్సిపల్ అధికారులతో కలిసి పర్యటించగా వార్డులో నీటి సమస్య, వీధి లైట్స్, డ్రైనేజీ కాలువల నిర్మాణం తదితర సమస్యలను తెలియ జేయగా దశలు వారీగా ప్రజలు సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ పట్టణంలో ప్రతి వార్డులో మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేయడమే తమ ధ్యేయమని పేర్కొన్నారు. వార్డులలో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూన్నామని తెలిపారు. ప్రజలు సమస్యలను త్వరత గతిన పరిష్కరిస్తామని తెలియ జేయగా ప్రజలు సంతోష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ కోటేశ్వరరావు, ఎమినిటీస్ సెక్రటరీ షంషీర్, స్థానిక నాయకులు షేక్ రాజా మస్తాన్, కరీమ్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

# డీప్ బోరుకు మరమ్మత్తులు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 16)





మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఆయన కుమారుడు, యువ నాయకులు కందుల విగ్నేష్‌రెడ్డి సహకారంతో 3వ వార్డు నందు డీప్ బోర్ మోటారుకు మరమ్మత్తులు నిర్వహించారు. మరమ్మత్తులు నిర్వహించి వార్డులోని ప్రజలకు నీటి సమస్యకు పరిష్కారం చూపారు. నీటి సమస్యను వేగంగా పరిష్కరించి నీళ్ళను ప్రజలకు అందించిన 3వ వార్డు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు షేక్ మస్తాన్ బాషా, షేక్ జహీర్, హమద్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వర్ధంతిని విజయవంతం చేయండి

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 16)


తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, విశ్వవిఖ్యాత నట సార్వభౌమ డాక్టర్ ఎన్టీ రామారావు 29వ వర్ధంతి ఈ నెల 18వ తేదీన జరుగుతుందని ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు, ప్రజలు విరివిగా పాల్గొనాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం అయన స్థానిక వెంగమాంబ ఫంక్షన్ హాల్లో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ,ఎన్టీఆర్ సేవలు ప్రపంచంలో ఉన్న తెలుగు ప్రజలు ఎవరు మరిచిపోరన్నారు. పౌరాణిక పాత్రలకు జీవం పోసి నటునిగా, రాజకీయ నాయకునిగా, పేద ప్రజల ఆశాజ్యోతి గా తన మహోన్నత ప్రస్థానాన్ని చాటారన్నారు. ఈనెల 18వ తేదీ ఉదయం 10 గంటలకు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం వెంగమాంబ ఫంక్షన్ హాల్ లో భారీగా రక్తదానం, అన్నదానం కార్యక్రమం జరుగుతుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దామా మల్లేశ్వరరావు, కొడాలి కోటేశ్వరరావు, సిహెచ్ కొండయ్య బెజవాడ ప్రసాద్ మాదాల మాల్యాద్రి, జె నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయున్ని సన్మానించిన కౌన్సిలర్

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జనవరి 16)

గిద్దలూరు పట్టణంలోని 11.వ వార్డులో సంక్రాంతి సంబరాల కార్యక్రమానికి బెల్లం నరసింహారావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా డాక్టర్ మొర్రి. పిచ్చయ్య హాజరయ్యారు. నరసింహారావు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుంచి సంక్రాంతి సంబరాలను 11.వ వార్డులో నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి వార్డు సభ్యులంతా ఆర్థిక సహకారం అందిస్తున్నారని, సంక్రాంతి సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు, స్కిప్పింగ్ మరియు పురుషులకు క్రికెట్, చెస్, క్యారమ్స్ తదితర ఆటలు నిర్వహించి విజేతలకు బహుమతులను ముఖ్య అతిథుల చేత ప్రధానం చేయడం జరిగిందన్నారు. తదానంతరం ఇటీవలే గిద్దలూరు పట్టణానికి చెందిన డాక్టర్ మొర్రి. పిచ్చయ్య రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన సందర్భంగా వార్డు సభ్యులందరు ఘనంగా సన్మానించడం జరిగింది. వార్డ్ కౌన్సిలర్ లొక్కు రమేష్ మాట్లాడుతూ ఈ ప్రాంతం ఉపాధ్యాయునికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం చాలా గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ మండల అభివృద్ధి అధికారి దాసరి నరసయ్య, బెల్లం చెన్నయ్య మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి పిచ్చయ్యను అభినందించారు.



# దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో పట్టణాభివృద్ధి సంస్కరణలు

## రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 16)**

దేశంలో ఎక్కడా లేనివిధంగా పట్టణాభివృద్ధి, టౌన్ ప్లానింగ్ విభాగాల్లో నూతన సంస్కరణలను రాష్ట్రంలో అమలు చేస్తున్నామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. గురువారం నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్, మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు తదితరులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల్లో టౌన్ ప్లానింగ్ విభాగాల్లో అనుసరిస్తున్న పద్ధతులను పరిశీలించి రాష్ట్రంలో సంస్కరణలను చేపట్టామన్నారు. దాదాపు 18 అంశాలలో మార్పులు చేసి ప్రజలకు అనుకూలంగా సులభతరం చేశామన్నారు. ఇంటి నిర్మాణదారులు, అలాగే లేఅవుట్ నిర్వాహకులు అత్యంత సులువుగా మున్సిపల్ అనుమతులు పొందేలా తయారుచేసామన్నారు. దాంతో రియల్టర్లు, బిల్డర్లు, అపార్ట్మెంట్ నిర్మాణదారులు హర్షం వ్యక్తం చేశారన్నారు. అదేవిధంగా నెల్లూరు నగర పాలక సంస్థలో వివిధ రకాల అనుమతుల కోసం పెండింగ్ లో ఉన్న 11 మంది దరఖాస్తుదారులను సమావేశానికి పిలిపించి పరిష్కరించే ప్రయత్నం చేశారు. వాటిలో ఏడు దరఖాస్తులను రెండు రోజుల్లోగా పరిష్కరించే విధంగా అధికారులకు సూచనలు జారీ చేశారు. కొన్ని అంశాలకు సంబంధించి విజయవాడలోని పురపాలక శాఖ సెక్రటరీ, టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ల తో నేరుగా ఫోన్ ద్వారా మాట్లాడి అనుమానాలను నివృత్తి చేయించారు. మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖలో తీసుకువచ్చిన సంస్కరణలను అమలు చేసే దశలో నెల్లూరు నగరపాలక సంస్థ ముందుండాలని ఈ సందర్భంగా అధికార్లకు సూచించారు. అనధికార లేఅవుట్లలో ప్రత్యేక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఎవరి మీద ఎటువంటి కక్ష సాధించాలని ఉద్దేశం తమకు లేదన్నారు. లేఔట్ యజమానులు, వ్యాపారులు అన్ని అనుమతులు తీసుకుంటే, పన్నులు జీఎస్టీ తదితరాల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుందన్నారు. ఈ సమావేశంలో ఆర్డిఓ అనూష , టౌన్ ప్లానింగ్ అధికారి హిమబిందు, ఇతర అధికారులు పాల్గొన్నారు.







# ఉద్యోగాల కల్పనేలేదు వర్గీకరణ చేస్తే లాభమేంటి

### మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి చింతామోహన్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 16)**

ఉద్యోగాల కల్పన ప్రభుత్వాలు చేయనప్పుడు వర్గీకరణ చేసి లాభం ఏంటని మాజీ కేంద్రమంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ అన్నారు. ఒంగోలు ఎంసీ ఏ భవనంలో మీడియా సమావేశంలో పలు విషయాలు మాట్లాడారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పాలన అస్తవ్యస్తంగా ఉందని అన్నారు. విశాఖ ఉక్కు విషయంలో చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ఇద్దరు కార్మికులను మోసం చేసిన వారేనని అన్నారు. అదే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటే విశాఖ ఉక్కు సమస్యను చిటికలో పరిష్కరించే వారిమని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి మాత్రమే కాంగ్రెస్ పార్టీలో బాగుపడ్డారని విమర్శించారు. వారి కుమార్తెను పిసిసి అధ్యక్షులుగా చేయటం కేంద్ర కాంగ్రెస్ పార్టీ నిర్ణయం అని, దానికితాము సమాధానం చెప్పలేమని అన్నారు. ఆర్ఎస్ఎస్ బిజెపిలు ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి విస్తృతంగా పర్యటిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీపతి ప్రకాశం, మన్నం ప్రసన్నరాజు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# దొంతు వెంకటేశ్వర్లుకు నివాళులు



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 16)**

తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గంలో వెంకటగిరి మున్సిపాలిటీలో 16వ వార్డులో తాజ్ మహల్ వీధిలోని వైసీపీ నాయుకులు దొంతు వెంకటేశ్వర్లు ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న వెంకటగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయ కర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి గురువారం వారి కుటుంబ సభ్యులను కలిసి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వార్డు కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# వాకా వారి వివాహ రిసెప్షన్‌లో వార్డ్ మెంబర్ పిడుగు





**(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 16)**

ప్రముఖ పారిశ్రామికవేత్త వాకా సత్యనారాయణ కుమారుని వివాహ రిసెప్షన్ గురువారం సిఎస్‌పురం మండలంలోని వెంగనగుంటలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వధూవరులకు ఆశీర్వచనాలు అందించారు. ఎమ్మెల్యే వెంట పామూరు పట్టణ ఆరో వార్డు మెంబర్ పిడుగు శ్రీనివాసులు, టిడిపి నాయకులు వాయినేని రాఘవ, టిడిపి నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

# భార్యను హత్యచేసిన భర్తను రిమాండుకు పంపిన పోలీసులు

### కంభం సీఐ, ఎస్ఐలను ప్రశంసించిన జిల్లా ఎస్పీ, డీఎస్పీ

**(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 16)**

కంభం పట్టణంలో అనుమానంతో భార్యను హత్య చేసిన భర్తను పోలీసులు ఊసలు లెక్కపెట్టేలా చేశారు. కంభం పట్టణంలోని సాధుమియా వీధిలో నివాసం ఉంటున్న అంజలికి శివ రంగయ్యకు పాతికేళ్ల క్రితమే వివాహమైంది. వివాహం తర్వాత ముగ్గురు కుమార్తెలు కూడా కలిగారు. వారికి కొన్ని సంవత్సరాల క్రితమే వివాహం కూడా చేశారు. స్థానిక ఓ పాఠశాలలో ఆయాగా పనిచేస్తున్న అంజలి ప్రవర్తలపై ఇరుగుపొరుగు వాళ్ళు భర్త శివ రంగయ్యకు నూరిపోశారు. వృత్తిరీత్యా లారీ డ్రైవర్ అయినా శివ రంగయ్య భార్యపై విపరీతమైన అనుమానం పెంచుకున్నాడు. హత్య చేయాలని పథకాన్ని రచించి జనవరి 12వ తేదీన తెల్లవారుజామున నిద్రిస్తున్న సమయంలో బలమైన కర్రతో ఆమె తలపై దాడి చేసి హతమార్చాడు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన కంభం సీఐ మల్లికార్జున, ఎస్సై నరసింహారావు నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించారు. విచారణ అనంతరం నిందితుడి పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నామని అలాగే హత్య జరిగిన వెంటనే స్పందించి నిందితుడిపై చర్యలు తీసుకొని రిమాండుకు పంపిస్తున్నందుకు ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ సీఐ మల్లికార్జున, ఎస్ఐ నరసింహారావును ప్రశంశించారని మార్కాపురం డిఎస్పి నాగరాజు మీడియా సమావేశంలో వెల్లడించారు.






# శేషయ్యకు పరామర్శ

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 16)**

గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం నాయకులు జమ్ములదిన్నె శేషయ్యను ఆ సంఘం నాయకులు పలువురు గురువారం ఆయన నివాసంలో పరామర్శించారు. డిసెంబర్ నెలలో కుటుంబ సమేతంగా కారులో శ్రీశైలం వెళ్లి వస్తున్న సమయంలో ప్రమాదానికి గురికావడం ఆసుపత్రిలో చికిత్స పూర్తి చేసుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న శేషయ్యను ఏజిటియుపిఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రధాన కార్యదర్శి దాసరి గురుస్వామి, సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు, సంఘం ప్రకాశం జిల్లా ప్రధానకార్యదర్శి బట్టు పిచ్చయ్య, కోశాధికారి ఏరువ వెంకటరామయ్య, సహ కార్యదర్శి వరికుంట్ల వెంకటేశ్వర్లు పరామర్శించి త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్షతగాత్రుడు జమ్ములదిన్నె శేషయ్య మాట్లాడుతూ తన పై ఇంత ప్రేమాభిమానాలు చూపించడం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందని, అందరికీ అభినందనలు తెలియజేశారు.

# స్ఫూర్తి, ప్రేరణ కోసం మహనీయుల విగ్రహాలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 16)**

మండలంలోని ఉలిచి గ్రామం బాబు జగ్జీవన్ నగర్ తుఫాన్ షెల్టర్ వద్ద డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల నిర్మాణాలకు భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం రాజకీయాలకు అతీతంగా, సామాజిక సమానత్వం, న్యాయం పట్ల ప్రజలలో చైతన్యం పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు ఎర్రంనేని నరసింహారావు , రాష్ట్ర పొగాకు బోర్డు మాజీ ఛైర్మన్ చుంచు శేషయ్య , ఉలిచి టొబాకో బోర్డు ఫెడరేషన్ అధ్యక్షులు యర్ర అంజయ్య , గ్రామ రైతులు చుంచు సింగయ్య గారు, ఎర్రంనేని వెంకట శేషయ్య , చుంచు శేషగేరి , టీచర్ చుంచు అంజనేయులు , ఉలిచి అభ్యుదయ సేవా మండలి ప్రతినిధి చప్పిడి రవీంద్ర , వైసీపీ నాయకులు చుంచు రామకృష్ణ , పారిశ్రామికవేత్తలు బోయిడి నాగరాజు , బోయిడి బాలకృష్ణ ,గల్లా గాంధీ, కాటి అంజయ్య పాల్గొన్నారు. వారు మహనీయుల ఆశయాలను గుర్తుచేస్తూ, సమాజం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వివిధ సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై, మహనీయుల సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. శంకుస్థాపన కార్యక్రమాన్ని సమర్థంగా సమన్వయపరిచిన కావూరి సుధాకర్ కృషిని వక్తలు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి డా. విజయ చంద్ర వ్యాఖ్యతగా వ్యవహరించడం ఆకర్షణగా నిలిచింది. బాబు జగ్జీవన్ రామ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం, సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, మరియు సంక్షేమం పట్ల ప్రజల్లో మార్గదర్శకత కల్పించాలనే ప్రధాన అవగాహనను చేయగలిగింది. నిర్వాహకులు మాట్లాడుతూ, ఈ విగ్రహాల ప్రతిష్టతో సమాజంలో మార్పు, స్ఫూర్తి, మరియు నైతిక విలువలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తవడంలో గ్రామ ప్రజల సహకారం, ఉత్సాహం అసాధారణంగా కనిపించింది. కార్యక్రమం ముగింపు సందర్భంగా, నిర్వాహకులు కొమ్ము సుబ్బా రావు (విగ్రహ కమిటీ అధ్యక్షులు), సీబీఐటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ గంగాధర రావు, కోడూరి ఎలిషా, కావూరి కొండయ్య, కొమ్ము కృష్ణ, కొమ్ము డేవిడ్, గుడవల్లి సురేశ్, కొమ్ము శేషగేరి, కోడూరి బాబు, కొమ్ము అంజయ్య, కొమ్ము సుబ్బారావు, కొమ్ము అంజయ్య (ఎల్ఐసీ ఏజెంట్), గరికిపూడి కోటేశ్వరరావు, పసుమర్తి ఆనందరావు, కొమ్ము రమేష్, గు గూడవల్లి నాగేశ్వరరావు, కొండమీది రమేష్ (ఎలక్ట్రిషియన్) తదితరులు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం అందరిలో స్ఫూర్తిని నింపుతూ ఒక గొప్ప ప్రేరణగా నిలిచింది.






# సముద్ర స్థానానికి వెళ్లి ముగ్గురు మృతి

## కుటుంబ సభ్యులను ఓదార్చిన మంత్రి స్వామి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**(షణ్ముఖ, వెలుగు, పొన్నలూరు, జనవరి 16)**

సింగరాయకొండ మండలం పాకల సముద్ర స్థానానికి వెళ్లిన పొన్నలూరు మండలం తిమ్మపాలెం పంచాయతీ శివన్న పాలెం గ్రామానికి చెందిన నోసిన మాధవ (25), నోసిన జెస్సికా (16), కందుకూరు మండలం కొల్లగుంట గ్రామానికి చెందిన కొండా బత్తిని యామిని (19), సింగరాయకొండ కు చెందిన ఒకరు గల్లంతు



కాగా, మృతుడు మాధవ భార్య నవ్యాను మత్స్యకారులు రక్షించారు, మాధవ హైదరాబాదులో బేలు దారి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు ఇటీవల కాలంలో నవ్యతో వివాహం జరిగింది. సంక్రాంతి పండుగ సందర్భంగా సొంత గ్రామానికి వచ్చారు, జెస్సికా మాలపాడు కస్తూరిబా పాఠశాల యందు 8వ తరగతి చదువుతుంది ఆమె తల్లి అంగన్వాడి ఆయాగా పనిచేస్తుంది. వీరు పండగ సందర్భంగా విహారయాత్రకి మాధవ కుటుంబ సభ్యులు తన బంధువులతో పాకాల సముద్ర తీరానికి గురువారం చేరుకున్నారు, వీరు సముద్రంలో స్నానం చేస్తుండగా ఒక్కసారిగా వచ్చిన అలల తాకిడికి ఐదుగురు గల్లంతయ్యారు గమనించిన స్థానికులు కేకలు వేయడంతో మత్యకారులు రక్షించేందుకు ప్రయత్నించారు వీరులో ఒకరు రక్షించగా ముగ్గురు మృతి చెందారు గల్లంతయిన వ్యక్తి ఆచికి కోసం మెరైన్ పోలీసులు మత్యకారులు కలిసి గాలిస్తున్నారు. మృతదేహాలను మెరైన్ పోలీసులు కందుకూరి ఏరియా వైద్యశాలకు తరలించారు ప్రమాదవ విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర మంత్రి డోలబాల వీరాంజనేయ స్వామి ఏరియా వైద్యశాలకి వచ్చి మృతదేహాలను పరిశీలించి ప్రమాద ఘటనను తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను ఓదార్చురు. ప్రభుత్వం నుంచి పరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటానని ఆయన ఆయన అన్నారు. ఆయన వెంట స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు , కందుకూరు పొన్నలూరు టిడిపి నాయకులు మండవ ప్రసాద్, కర్ణ కోటిరెడ్డి, పల్లపోతు రమేష్, కొండ్రగుంట శ్రీనివాసరావు, పల్లపోతు ప్రసాద్, మండవ మురళి, గట్టు బోయిన మల్లికార్జున, మోరుబోయిన మాల్యాద్రి, అనుమెల సుధాకర్ ఉన్నారు.

# పరులకు సేవ చేయటమే పుణ్యం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 16)**

ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టయ్య అన్న సూక్తి గొలగలమూడి శ్రీ వెంకయ్య స్వామి ప్రబోధించేవారని ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు అన్నారు. సంతపేటలోని గొలగమూడి వెంకయ్య స్వామి దేవస్థానంలో జరిగిన కార్యక్రమంలో పొన్నూరు వెంకట శ్రీనివాసులు మాట్లాడుతూ సమస్త వేదసారాన్ని శ్రీకృష్ణ స్వరూపమైన వేదవ్యాసుడు పరులకు సేవ చేయటమే పుణ్యమే అని, పరులను పీడించటమే పాపమని చెప్పారన్నారు. పాప పుణ్యాలు మనం చేసే కార్యక్రమాల మీద ఆధారపడి ఉంటాయని తెలిపారు. తన ఆధ్యాత్మిక ఉపన్యాసాల ద్వారా ప్రజల్లో మూఢత్వాన్ని తొలగించి హేతుబద్ధమైన భగవత్ ఆరాధన దిశగా ఆధ్యాత్మిక ఉపన్యాసాలు నిర్వహిస్తున్న పొన్నూరు వెంకట శ్రీనివాసులును ఆలయ నిర్వాహకులు ఆవుల బ్రహ్మయ్య భక్త బృందం సత్కరించారు. అర్చక స్వామి సూరపురాజు రాముశర్మను ఈ సందర్భంగా సత్కరించారు. గొలగమూడి వెంకయ్యస్వామి వారికి హారతులు ఇచ్చి పూజా కార్యక్రమాన్ని జరిపించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఆవుల బ్రహ్మయ్య, భక్తులు పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.





# లంచం తీసుకున్న డాక్టర్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

## వికలాంగుల హక్కుల వేదిక డిమాండ్

## లంచం తీసుకుని సదరం సర్టిఫికెట్ ఇచ్చిన డాక్టర్ల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

## వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 16)**



ప్రభుత్వ వైద్యులు డబ్బు తీసుకొని వికలాంగులు కాని వారికి సదరం సర్టిఫికెట్లు మంజూరు చేసిన డాక్టర్లపై క్రిమినల్ కేసులో నమోదు చేయాలని వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వికలాంగుల పెన్షన్ అనర్హులైన వారికి సదరం సర్టిఫికెట్ మంజూరు చేసి వారి వద్ద నుంచి 20,000 వేల నుంచి 40 వేల వరకు లంచం తీసుకుని సదరం సర్టిఫికెట్ మంజూరు చేసి ప్రభుత్వానికి నష్టం కలిగించిన సదరం క్యాంప్‌కు హాజరైన డాక్టర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని మల్లికార్జున రావు కోరారు, గత ప్రభుత్వ కాలంలో వికలాంగుల పెన్షన్ 3000 రూపాయలు పెంచడంతో కొంతమంది దళారులు వికలాంగుల పెన్షన్ కొరకు డాక్టర్లతో కుమ్మక్కయి వికలాంగులు కానీ వారికి వికలాంగుల సర్టిఫికెట్లు మంజూరు చేయించారని మల్లికార్జున రావు ఆరోపించారు, 40% వికలాంగత్వం ఉంటేనే వికలాంగులుగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తిస్తారని ఆయన అన్నారు, 40 శాతం లోపు ఉన్నవారు వికలాంగులు కారని ప్రభుత్వ డాక్టర్ల ధ్రువీకరించిన తిరిగి దళారులతో డాక్టర్లు కుమ్మక్కై అవినీతికి పాల్పడ్డారని మల్లికార్జునరావు ఆరోపించారు, రాష్ట్రవ్యాప్తంగా వికలాంగుల పెన్షన్ పెంపుదల మూలంగా డాక్టర్ల అవినీతి మూలంగా నకిలీ వికలాంగులు సర్టిఫికెట్లతో పెన్షన్లు పొందుతున్నారని ఆయన ఆరోపించారు, నకిలీ వికలాంగులకు సదరం సర్టిఫికెట్ మంజూరు చేసిన డాక్టర్లు ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు, అర్హులైన వికలాంగులకు ఇటువంటి నష్టం జరగదని రాజకీయ కారణాలతో పెన్షన్ తొలగిస్తే వికలాంగుల హక్కుల వేదిక పోరాడుతుందని మల్లికార్జునరావు తెలిపారు, బోగస్ పెన్షన్లు తొలగించి అర్హులైన వికలాంగులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరిన్ని రాయితీలు కల్పించాలని కోరారు, ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని మల్లికార్జున రోడ్డు డిమాండ్ చేశారు, ఎస్సీ ఎస్టీ ల గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పించిన విధంగానే వికలాంగుల గృహాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలని మల్లికార్జునరావు కోరారు.

# కనిగిరి వైసీపీ ఇంచార్జి డాక్టర్ దద్దాల క్యాలెండర్‌ను ఆవిష్కరించిన వైసీపీ మండల నాయకులు

**(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 16)**

పామూరు వైసీపీ కార్యాలయంలో కనిగిరి వైసీపీ ఇంచార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ క్యాలెండర్‌ను వైసీపీ మండల నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, అంబటి కొండారెడ్డి, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ షైక్ చాంద్ బాషా, కో ఆప్షన్ సభ్యులు నాయబ్ రసూల్, ఎస్సీ నాయకులు జొన్నలగడ్డ గోవిందయ్య, ఇర్రి కృష్ణారెడ్డి, ప్రేమ్ కుమార్, గడ్డం వెంకట నారాయణరెడ్డి, షేక్ రసూల్, దండు నారాయణరెడ్డి, చల్లా నారాయణ, సిహెచ్ గిరిబాబు, షేక్ రసూల్, పోలేపల్లి బాల సిద్దయ్య, చెనికల వెంగళరావు, షేక్ రసూల్‌ఖాన్, షేక్ కాలేషా, బుక్కాపురం సర్పంచ్ మూరుబోయిన గోవర్ధన, రాధాకృష్ణా, బి రాజు, కోడూరి లక్ష్మీ నారాయణరెడ్డి, ఉడుముల ఆది నారాయణ రెడ్డి, చిలంకూరు గ్రామ పార్టీ అధ్యక్షులు పిరికిటి వెంకట నారాయణ, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com